# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శుక్రవారం 06 డిసెంబర్ 2024

Digital Edition


## ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ఆవిష్కరణ..




ప్రజా గొంతుక డెస్క్ ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆత్మగౌరవంతో బతకాలనే పేదల కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ కాలం నుంచి కాంగ్రెస్ కృషి చేస్తోందని చెప్పారు.4వేలతో మొదలైన ఈ పథకం వైఎస్ హయాం వరకు 1లక్షా 21వేలకు చేరుకోగా.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.5లక్షలకు పెంచామన్నారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమలులో లోపాలు ఉండొద్దని సాంకేతికను జోడించామని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చెందాలనే ఉద్దేశంతో యాప్ ను తీసుకొచ్చామని తెలిపారు. విధి విధానాలను కూడా సరళీకృతం చేసి లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించామన్నారు. వారి స్థోమతకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించి, పేదలకు న్యాయం జరిగేందుకు తీసుకోవాల్సిన అన్ని నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుందని చెప్పారు.ఏడాది పాలనలో అందరి సంపూర్ణ సహకారంతో తెలంగాణ రైజింగ్ అనే విధంగా రెండో వసంతంలోకి అడుగుపెడుతున్నాం. మొదటి ఏడాదిలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇండ్లకు పరిపాలన అనుమతులు ఇచ్చాం. అత్యంత నిరుపేదలు మా మొదటి ప్రాధాన్యత దళితులు, గిరిజనులు, వ్యవసాయ కూలీలు,పారిశుధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెడర్స్ కు ప్రాధాన్యతగా తీసుకుంటాం. ఐటీడీఏ ప్రాంతాలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణిస్తుంది. వారికోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తాం. 2004 నుంచి 2014 వరకు 25 లక్షల 4 వేల ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. బీఆరెస్ అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్రూంల కోసం మా ప్రభుత్వం రూ.195 కోట్లు విడుదల చేసామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఒక్కో ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో ఇస్తామని, మహిళ పేరు మీద ఇంటిని మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ యాప్లో ఇంటి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి సహా పలు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.



## బీఆర్ఎస్, బీజేపీలకు బిగ్ షాక్..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మరోసారి చేరికల రాజకీయం ఆసక్తిని రేపుతున్నది. త్వరలోనే మా పార్టీలోకి చేరికలు ఉంటాయని హింట్ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంది.,బీజేపీ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు, బీఆర్ఎస్ నేత, కుమురం భీమ్ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి గాంధీ భవన్ లో టీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఎల్లుండి రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటించబోతున్న వేళ అంతకు ముందే పార్టీ మాజీ ఎంపీ కండువా మార్చడం హాట్ టాపిక్ గా మారింది.గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోయం బాపురావు ఆ తర్వాత బీజేపీ గూటికి చేరారు. ఆత్రం సక్కు బీఆర్ఎస్ తో జతకలిశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోరజకవర్గం నుంచి పోటీ చేసిన సోయం బాపురావు ఓటమి పాలవగా ఎంపీగా పోటీ చేసేందుకు అధిష్టానం అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆయన మాజీ ప్రజాప్రతినిధిగా మారిపోయారు. ఇక ఆత్రం సక్కుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ నిరాకరించగా లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి బరిలోకి దింపింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితం అయ్యారు. ఈ ఇరువురు నేతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ సొంత పార్టీల్లోనే అసంతృప్తితో రగిలిపోతున్నారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వీరిరువురు గతంలో వదిలి వెళ్లిన కాంగ్రెస్ గూటికే తిరిగి చేరారు.

## రవాణా శాఖ కొత్త లోగో విడుదల..




ప్రజా గొంతుక డెస్క్ రావాణా శాఖ నూతన లోగోను, తెలంగాణ ఆర్టీసీ సాధించిన విజయాలపై సీఎం రేవంత్ రెడ్డి బ్రోచర్ విడుదల చేశారు. తెలంగాణ ఆర్టీసీలో మరణించిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామక పత్రాలు అందించారు.రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలకు సీఎం హాజరయ్యారు. ఇందులో భాగంగా రవాణా శాఖ సాధించిన విజయాలపై ఐమాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్లో జరుగుతున్న సభకు ముఖ్యమంత్రితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగ సభలో లోగోతోపాటు, రవాణా శాఖ, తెలంగాణ ఆర్టీసీ సాధించిన విజయాలపై బ్రౌచర్ విడుదల చేశారు. సభా వేదికగా స్క్రాపింగ్ పాలసీ ఆర్డర్‌ను రేవంత్ రెడ్డి ప్రకటించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర కీలకం.. సకలజనుల సమ్మెలో ఆర్టీసీ కీలకంగా పని చేసింది.. ఆర్టీసీని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం..బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. కేసీఆర్ పాలనలో ఆర్టీసీకి తీవ్ర అన్యాయం జరిగింది.. తెలంగాణలో రవాణాశాఖను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది" అని వ్యాఖ్యానించారు.

## వ్యక్తిగతంగా మాట్లాడితే అడుగు కూడా బయటపెట్టలేరు



ప్రజా గొంతుక డెస్క్ తాను వ్యక్తిగతంగా మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు కూడా బయటపెట్టలేరని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు.నాతో వారికి వ్యక్తిగత విభేదాలు (పర్సనల్ ఇష్యూస్) ఉన్నాయనేది వారి భావన మాత్రమేనని.. అందుకే తాను మాట్లాడేది కూడా వ్యక్తిగత అంశంగా అనుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల బుధవారం విలేకర్లతో మాట్లాడారు. 'పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా ఉంటుందన్నట్లు ఉంది మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీరు. అందుకే నేను మాట్లాడేది వ్యక్తిగతం అనుకుంటున్నారు. వైకాపా పాలనలో ఐదేళ్లు రాష్ట్రం మొత్తాన్ని దోచేశారు. రుషికొండలో కొండ లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యం, అవినీతి గురించి, మద్య నిషేధ%రి%మని చెప్పి కల్తీ మద్యం అమ్మడం గురించి మాట్లాడితే అది నా వ్యక్తిగతమా? రూ.1,750 కోట్ల లంచాలు, వివేకా హత్య, గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా అదానీకి కారుచౌకగా విక్రయించడం, సోషల్ మీడియాలో సైతాన్ సైన్యం అరాచకాలపై మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతాయో వైకాపా నేతలే చెప్పాలి. సెకి ఒప్పందాలపై మేం వితండవాదం చేయాల్సిన అవసరం లేదు. మీరు తప్పు చేశారు కనుకే భయపడుతున్నారు' అని మండిపడ్డారు.

## ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం



ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం కొలువుదీరింది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ చేత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు.తర్వాత మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రులుగా మహాయుతి కూటమిలోని శివసేన నేత ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ముంబైలోని ఆజాద్ మైదాన్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఇక, ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది మూడోసారి. ఇంకా ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్.. తదితరులు హాజరయ్యారు. అలాగే ప్రముఖ బాలీవుడ్ నటులు షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, రణబీర్ కపూర్.. పారిశ్రామికవేత్తలు ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ, అనంత్ అంబానీ, కుమార్ మంగళం బిర్లా కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా తన భార్య అంజలితో కలిసి ఈ వేడుకకు హాజరయ్యారు.

## అయ్యప్పస్వామి భక్తులకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది దక్షిణ మధ్య రైల్వే. శబరిమల భక్తుల కోసం ప్రత్యేకంగా 28 రైళ్లను ఏర్పాటు చేసింది.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. భక్తుల రద్దీని పరిగణలోనికి తీసుకుని తాజాగా మరో 28 రైళ్ల సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. హైదరాబాద్ లోని మౌలాలి నుంచి కొల్లం, కాచిగూడ నుంచి కొట్టాయం, కాకినాడ టౌన్ నుంచి కొల్లం, నర్సాపూర్ నుంచి కొల్లం వరకు ఈ రైళ్లను నడపనున్నారు. డిసెంబర్ 11వ తేదీ నుంచి జనవరి 29వ తేదీ వరకు నిర్ణీత తేదీల్లో ఈ రైళ్ల సర్వీసులు అందించనున్నాయి. ఈ రైళ్లకు అడ్వాన్సు బుకింక్స్ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు.



# ఉమ్రా యాత్ర ముగించుకుని వచ్చిన మౌల్వీ అక్బర్ ను ఘనంగా సన్మానించిన

అహ్మదీయ ముస్లిం సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మౌల్వీ షబ్బీర్ అహ్మద్ యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి





వరంగల్ మరియు తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పలువురు అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీకి చెందిన సభ్యులు నవంబర్ 10న ఉమ్రా యాత్రకు వెళ్ళి నవంబర్ 25న యాత్ర ముగించుకుని తిరిగి రావడం జరిగింది. ఈ సందర్భంగా మక్కా యాత్ర ముగించుకుని వచ్చిన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన మౌల్వీ ముహమ్మద్ అక్బర్ ను అహ్మదీయ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మౌల్వీ షబ్బీర్ అహ్మద్ బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం షబ్బీర్ మాట్లాడుతూ..ఇస్లాం వ్యవస్థాపకులు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్(స.అ.వ)జన్మ స్థలమైన మక్కా పట్టణం కాబా గృహాన్ని సందర్శించడం ఎంతో పుణ్యకరమని,ఆర్థిక స్థోమత కలిగిన ప్రతీ ఒక్క ముస్లిం తప్పకుండా మక్కా యాత్ర చేసి రావాలని పేర్కొన్నారు. మౌల్వీ ముహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ..మక్కా కాబా యాత్ర ఉమ్రా చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని జగత్ మహా ప్రవక్త ముహమ్మద్ జన్మ స్థలాన్ని సందర్శించడం వలన జన్మ ధన్యమైందని అన్నారు.

# సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గా ఎన్నికైన-కొండేటి శ్రీను

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: డిసెంబర్:05



నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 3,4 వ తేదీలలో నిర్వహించిన సిపిఎం జిల్లా 21వ మహాసభలలో జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిడమనూరులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు భావాలు నచ్చి సిపిఎం లో చేరి విద్యార్థి సంఘం, దళిత సంఘంలో పని చేస్తూ పేద ప్రజల పక్షాన నిరంతర వారి యొక్క సమస్యల కొరకు పోరాడుతున్నామన్నారు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం,జరిగిన నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకొని అణగారిన వర్గాల కోసం సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అనగారిన వర్గాల హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజలందరికీ న్యాయం జరగాలని, త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై విద్యార్థి దశ నుండి పోరాటాలలో పాల్గొంటున్నానని ఆయన తెలిపారు,. మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ,అందడం కోసం ప్రజలందరితో కలిసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు, హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆయన అన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చి నిధులు లేవనే సాకుతో కాలయాపన చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. రానున్నది ప్రజా పోరాటాల కాలమని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. మండలంలోని ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూముల్లో ఎర్రజెండాలు పాతి లబ్ధిదారులకు అందరికీ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని తెలిపారు.

# నిరుపేదలకుఅండగారాష్ట్రప్రభుత్వం

సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ఘన్పూర్/ ప్రతినిధి





నిరుపేదలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. గురువారం హానుమకొండ, కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్, వేలేరు మండలాలు మరియు రాంపూర్, ఉనికిచర్ల గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 17 లక్షల 65వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆపత్కాలంలో పేదలకు అండగా నిలబడి వారికి వైద్య చికిత్సలకు ఆర్థికసాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటు పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేదలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నవతరం ఆధ్వర్యంలో దోమందుల వంశీకృష్ణ సుకన్య మరియు మురళీకృష్ణ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రాజుపాలెం ఎంపీటీసీ వర్యులు ,మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమందుల సామేలు మరియు రాజుపాలెం మాజీ ఎంపీటీసీ ఎలిజిబెత్ రాణి కుమారులు వంశీకృష్ణ మరియు మురళీకృష్ణ అమెరికా లో పీజీలు చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా నవతరం ఆధ్వర్యంలో ,మరియు గ్రామ పెద్దలు మండల నాయకులు పలువురు నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు తండ్రి దోమలు సామేలు మాట్లాడుతూ ఈ యొక్క నవతరం ఆధ్వర్యంలో తన కుమారులకు మరియు తన కోడలు కు సన్మానం జరగటం ఎంతో ఆనందంగా ఉందని ,ప్రతి కుటుంబంలో కూడా తన కుమారుల వలె ప్రతి ఒక్కరు కష్టపడి చదివి రిజర్వేషన్ ఫలాలు అందిపుచ్చుకొని ,అమెరికా వెళ్లి మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నవతరం అధ్యక్షులు కోటా లోకేష్ నవతరం ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ నవతరం ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ నవతరం సభ్యులు సగుర్తి ముత్యాలరావు మరియు మండల నాయకులు గూడూరు రమణారెడ్డి బొగ్గుల సత్యనారాయణ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి నారాయణపురం సర్పంచ్ బూసిపల్లి కృష్ణారెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి వేముల వెంకటేశ్వరావు వేముల శ్రీనివాసరావు నవతరం గౌరవ సభ్యులు బొబ్బిలపాటి బాబురావు జిల్లేపల్లి బాబురావు కుంపటి శ్రీనివాసరావు కొర్లపాటి శ్రీనివాసరావు బొబ్బిళ్ళ పాటి క్రిస్టోఫర్ ముల్లంగి లాజరు నందిగాం మోహన్ రావు కోట వెంకటరావు మేదర నరేష్ రాజుపాలెం మాజీ సర్పంచ్ దోమందల నాగేశ్వరావు గారు వివిధ హోదాల్లో ఉన్న పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

రెండవసారి జిల్లా అధ్యక్షునిగా
మూతీఉల్లా ఖాన్
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల,



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సంఘం గురువారం మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నికను బై పాస్ రోడ్ లో గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా స్టేట్ కో ఆర్డినేటర్స్ ఎం.డి ఆఫ్జల్ ఓద్దీన్, షేక్ రాజా సాహెబ్ వ్యవహరిస్తూ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మూతీఉల్లా ఖాన్ ,ప్రధాన కార్యదర్శి గా ఎం. డి యూసుఫ్, కోశాధికారి గా ఎం. ఏ సైతాజ్, అసోసియేట్ అధ్యక్షుడు గా, ఎస్.డి జామీరొద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షర్ఫోద్దీన్, వైస్ ప్రెసిడెంట్ గా అబూబాకర్ సిద్దిక్యూ,ఎస్ కె మొయిజ్, ఎం డి ఇబ్రహీం ఉద్దీన్, జాయింట్ సెక్రటరీ గా సైబజ్ ఖాన్ ఎం ఏ తాజోద్దీన్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా జాహిద్ అహ్మద్,ఏజస్ అలీ, ఎం ఏ గఫూర్, పబ్లిసిటీ, ఐ టి సెక్రెటరీ గా ఎం డి సాది క్యూ,ఈ సి మెంబర్లుగా అబ్దుల్ మొయిజ్,ఎం డి. రాఫీయూద్దీన్, ఎస్ కె వాజీద్,ఎన్నికైనారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు మూతీ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మైనార్టీ ఉద్యోగలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే ఉంటున్నాని అలాగే ఈ ఎన్నికలో కూడా నన్నే జిల్లా అధ్యక్షులు గా మరొక సారి ఎన్నుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీ కి,జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు

# గుర్రంపోడులో ప్రపంచ మృతిక దినోత్సవం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మండల పరిధిలోని గుర్రంపోడు రైతు వేదిక, నందు ప్రపంచ నేల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాదవరెడ్డి మాట్లాడుతూనేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత అని తెలిపారు. నేల కలుషితం కాకుండా సహజ సూక్ష్మజీవుల పరిరక్షణ కోసం, నేల జీవ శక్తిని కొనసాగించాలని అన్నారు. విపరీతమైన రసాయన ఎరువులు, పురుగు మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతోందని అన్నారు. మండలంలో ప్రధానంగా నల్ల, ఎర్ర, ఇసుక నేల రకాలు ఉన్నాయన్నారు. నీటి నిలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందన్నారు. మన మండలంలో అక్కడక్కడా చౌడు భూములు ఉన్నాయని వాటిని కూడా సాగులోకి తేగలమని అన్నారు. మన నేలల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉందన్నారు. దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట ( జీలుగ, జానుము మరియు పిల్లి పెసర) ఎరువులు వాడాలన్నారు. మన నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు కూడా ఉన్నాయన్నారు. వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు . సారవంత మైన కర్బనా పదర్థాలు కొట్టుక పోకుండా ఉంటుందని పేర్కొన్నారు. నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చాన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమేకాక నేలను పరిరక్షించవచ్చని అన్నారు. ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. 60 శాతం బోరుబావులు చాలా లోతునుండి నీళ్ళు తోడడం వల్ల లవణాలు పైకి వచ్చి నేలపై పొరగా ఏర్పడి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. నేలపై మంచి మార్పు అయినా, చెడ్డ మార్పు అయినా చాలా నెమ్మదిగా వస్తుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మన అందిరి మీదే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జితెందర్ గౌడ్, రెట్కతులు మండల లింగయ్య, సైదిమియా,వద్దగోని సైదులు , రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పెద్దగోని మౌనిక గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన ఎన్నికల ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది. గతంలో శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ గా పనిచేసిన మౌనిక గౌడ్ జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి పోటీకి ఎంపికలో ఎంపిక కావడం జరిగింది. ఆ ఎన్నికల బరిలో నిలిచిన మౌనిక గౌడ్ ఘన విజయం సాధించడం జరిగింది. మౌనిక గౌడ్ మాట్లాడుతూ నా యొక్క గెలుపుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, రోడ్లు భవనాలు మరియు సినీ ఆటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మునుగోడు శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి కి, యువజన కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు బీవి శ్రీనివాస్ కి, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది కి, చౌటుప్పల్ మాజీ జెడ్పి జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉండి ఓట్లు వేసి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని దానికి నిదర్శనం మీరు ఇచ్చిన ఈ గెలుపు అని యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు మౌనిక గౌడ్ తెలియజేశారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

కళాకారుడు మైసొల్ల సురేష్ ఆధ్వర్యంలో. వలిగొండ డిసెంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి





యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజాపాలన కళాయాత్ర చేపట్టడం జరిగింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు,పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలోని వలిగొండ మండలం టేకుల సోమవారం, పహిల్మాన్ పురం, రెడ్ల రేపాక , గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టీం లీడర్ మా పల్లె శంకర్, మైసొల్ల సురేష్.రాచకొండ రంగన్న, పాశం రాములు, గుండెల లింగస్వామి, బోనాలు నరేందర్, , యాటసంధ్య, పరంజ్యోతి , జగత్ జ్యోతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గ్యారంటీల గారడీపై చార్జిషీట్ విడుదల చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



పెద్దపల్లి జిల్లా కేంద్రలోని బీజేపీ కార్యాలయంలో సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలేకపోయిన హామీలపై తెలంగాణ గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకి తెలియజేయాలని ఉద్దేశంతో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం రోజున జిల్లా ఛార్జ్ షీట్ ని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి విడుదల చేశారు.ఈసందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ ల పేరితో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తోందని ,ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్థిక సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్ళికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు,కౌలు రైతులకు ఎకరానికి15000 , వ్యవసాయ కూలీలకు 12000 సాయం ఏమైందని,ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2లక్షల నియామకాలు ఏమయ్యాయని, యువవికాసంలో భాగంగా విద్యార్థులకు 5లక్షల భరోసా విద్యా కార్డులు ఏమయ్యాయని,ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5లక్షల రూపాయల సహాయం ఏమయ్యాయని ప్రశ్నించారు,అంబెడ్కర్ అభయ హస్తం కింద %ంష ర్% లకు 12లక్షల ఆర్థిక సహాయం ఏమైందని సునీల్ రెడ్డి ప్రశ్నించారు,పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడ్ మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏమైందని, పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ రుడా కాదు పుడా కావాలని, పెద్దపల్లి పట్టణములు అసెంబ్లీ, పార్లమెంట్ కేంద్రం, పోలీస్ కమిషనరేట్, మెడికల్ కాలేజి కావాలని, మొన్నటికి మొన్న పెద్దపల్లి జిల్లా పాలకుల అసమర్థత వల్ల జిల్లాకి రావాల్సిన క్యాన్సర్ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాకి తరలి పోయిందని వాటన్నిటినీ సాధించి తీరుతామని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వ మోసలపై ఈనెల 6,7,8 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిరసన కార్యక్రమాలు చేపడతామని సునీల్ రెడ్డి తెలిపారు..ఈకార్యక్రమంలో యాత్ర ప్రముక్ కాసిపేట శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమరపు లావణ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి రవీందర్, మేకల శ్రీనివాస్, కావటి రాజగోపాల్, అమరవది రామన్న, ఉప్పు కిరణ్, వొల్లే తిరుపతి, మత్సగిరి రాము, అజయ్ జంగపల్లి తదితరులు పాల్గొన్నారు..

# ఏడాది గడుస్తున్న ఏ గ్యారంటీలు అమలు కాలేదు ఎందుకు ఈ సంబరాలు

బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు రామకృష్ణాపూర్ పట్టణంలో బైక్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



రామకృష్ణాపూర్ గురువారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మందమరి నుండి రామకృష్ణాపూర్ సూపర్ బజార్ వరకు బైకుర్యాలీ నిర్వహించినారు బిజెపి సీనియర్ నాయకుడు ఆరుముళ్ల పోశం రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ అసెంబ్లీ కన్వీనర్ అట్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023లో అసెంబ్లీ ఎన్నికల వాగ్దానంలో 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లు ఐదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేస్తామని ప్రజలకు మభ్యపెట్టిఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పదవి కాలంలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందనిమహిళలకు ప్రతినెల 2,500 18 సంవత్సరాల చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీ ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయల తులం బంగారం రైతు భరోసా కౌలు రైతుకు ఏడాదికి 15000 రూపాయలు వ్యవసాయ కూలీలకు 1200 రూపాయలు ఇస్తామని చెప్పిప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రెండు లక్షల నియమకాలు చేపడతామన్నారు కానీ ఇంతవరకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు నాలుగు లక్షల ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని అమరవీరులకు 250 చదరపు గజాల భూమి వృద్ధులకు 4 వేలు పెన్షన్స్ 5 లక్షలు ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ అని అధికారంలోకి వచ్చారని ఇంకా ఏది కూడా అమలు కాలేరని ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని మండి పడ్డారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాగూర్ దన్సింగు . మాసు సత్యనారాయణ. మాజీ సర్పంచి సంజీవరావు. వైద్య శ్రీనివాస. జీ రెడ్డి కళాధర్ రెడ్డి. ఓరుగంటి సాయి కృష్ణ. డివి దీక్షితులు.మార్తా కుమారస్వామి. సంతోషం నాయక్. బద్రి సతీష్. మోత్కూరు దేవేందర్. దుర్గం రాజశేఖర్. ఈదునూరి రంజిత్. మామిడాల రాజయ్య. పాకాల శ్రీలత. తోట పద్మ. గజ్జల వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బుడిగ శ్రీకాంత్

జమ్మికుంట పట్టణ, మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.
నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు సలహాలు సూచనలతో యువతను చైతన్యం చేసి గ్రామ మరియు పట్టణ కమిటీలను ఎంపిక చేస్తాం.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జమ్మికుంట మండల అధ్యక్షునిగా 21 మంది పోటీ చేయగా ఆ ఫలితాలను యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ డిసెంబరు 4 బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో 870 మెజారిటీ ఓట్లతో జమ్మికుంట పట్టణానికి చెందిన బుడిగె శ్రీకాంత్ హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల అధ్యక్షునిగా గెలుపొందడం జరిగింది.యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ%ౌ%ఇటీవల జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 21 మంది పోటీ చేయగా, హెూరా హెూరీ పోటీలో తనకు యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు అండగా నిలిచి 870 ఓట్ల మెజారిటీతో గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం జమ్మికుంట మండల యువతీ యువకుల విద్యార్థిని విద్యార్థుల విజయమని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని బుడిగె శ్రీకాంత్ తెలిపారు.నా గెలుపుకు సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.మా ప్యానెల్ గెలుపులో భాగంగా, మా ప్యానెల్ జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ తెలంగాణ ఉద్యమకారులు అన్నం.ప్రవీణ్ గారి కృషి కీలకమైందని శ్రీకాంత్ తెలిపారు.ఓటింగ్ లో పాల్గొని మమ్మల్ని ఆదరించి, నన్ను ఆశీర్వదించిన ప్రతీ కార్యకర్తకు యువతీ యువకులకు, విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయులందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానని శ్రీకాంత్ అన్నారు.శ్రీకాంత్ రాజకీయ ప్రస్థానం2013 డిగ్రీ చదువుతున్న రోజుల నుంచి %దీజ% విద్యార్థి సంఘంలో పని చేస్తూ, విద్యార్థుల హక్కుల కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు.నిత్యం సమాజ సేవలో నిమగ్నమై అందరికీ అందుబాటులో ఉంటూ, సమాజంలో మంచి మార్పుకై కృషి చేస్తున్నట్టు తెలిపారు. విధాన సభ ఎన్నికల ముందు హుజురాబాద్ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని భావించి, కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తూ శ్రమించడం జరుగుతుందని అన్నారు. ఇంత గొప్ప బాధ్యత యువత తనకు అందించి పెద్ద బాధ్యతను తన ముందు ఉంచారని ప్రణవ్ బాబు నాయకత్వంలో, జమ్మికుంట మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా యువతకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రణవ్ బాబు సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు.నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాలతో త్వరలోనే జమ్మికుంట పట్టణ మరియు మండలంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేస్తామని మండలంలోని 20 గ్రామాలు, పట్టణంలోని 30 వార్డులలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని బుడిగె శ్రీకాంత్ తెలిపారు.బ్యాలెట్ పోరులో భారీ మెజారిటీతో బుడిగె శ్రీకాంత్ విజయంజమ్మికుంట పట్టణానికి చెందిన నిరుపేద యువకుడు... జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా సర్వత్ర సంచలనమైంది. దసరా పండుగ అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ఎన్నికలను జరిపించాలని ఏ.ఐ.సి.సి నిర్ణయించి దాదాపు రెండు నెలల పాటు ఈ ప్రక్రియను కొనసాగించింది. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం నుండి బుడిగె శ్రీకాంత్ సహా 20 మంది జమ్మికుంట మండల అధ్యక్ష పదవికి పోటీ పడగా తీవ్ర స్థాయిలో పోటీ నెలకొంది, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించు కోవలసి ఉంటుంది., ఈ ప్రక్రియ దాదాపు రెండు నెలల సమయాన్ని ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించింది, ఎన్నికల ప్రక్రియ ముగిసి నెలన్నర రోజులు గడిచింది, స్క్రూట్ ని తదితర ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం డిసెంబర్ 4 బుధవారం సాయంత్రం ఢిల్లీ లోని ఏ.ఐ.సి.సి ఎన్నికల విభాగం తెలంగాణ రాష్ట్ర ఫలితాలను ప్రకటించింది. అందులో జమ్మికుంట మండలం అధ్యక్షునిగా బుడిగె శ్రీకాంత్ కు 870 మెజారిటీతో ప్రత్యర్థులపై విజయం సాధించినట్లు వెల్లడించారు. యువత మద్దతుతో ముందు అనుకున్నట్టుగానే శ్రీకాంత్ కు ఇంత భారీగా ఓట్లు పోల్ అవడం జరిగింది. ఈ ఓట్లు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీ యొక్క తమ ప్యానెల్ అభ్యర్థుల గెలుపుకు కూడా ఎంతగానో దోహదపడిందని చెప్పారు. ఈ పదవికి ఎంపికైన బుడిగె శ్రీకాంత్ మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారని యువజన కాంగ్రెస్ ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేశారు.ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కష్టపడి పని చేస్తా త్వరలోనే గ్రామ,వార్డు కమిటీలను ఎన్నుకునే ప్రక్రియకు శ్రీకారం చుడతాంజమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా తాను ఘనవిజయం సాధించడానికి సహకరించిన తమ మార్గదర్శి, హుజూరాబాద్ దిక్చూచి నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శ్రీకాంత్ తెలిపారు.తన గెలుపుకు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్ కీ, సహచర ఆత్మీయులకు, పట్టణ వార్డు, గ్రామాల ఇంచార్జులకు, కార్యకర్తలకు,యువతీ యువకులకు, విద్యార్థిని విద్యార్థులకు, పార్టీ సీనియర్ నాయకులకు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని బుడిగె శ్రీకాంత్ తెలిపారు. జమ్మికుంట మండల పరిధిలో గల సుమారు 50 గ్రామ, వార్డులలో యువజన కాంగ్రెస్ కమిటీలను నియమించడానికి త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. జమ్మికుంట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచడానికి అకుంఠిత దీక్షతో కృషి చేయడం ద్వారా ప్రణవ్ బాబు నాయకత్వంలో పార్టీనీ బలోపేతం చేస్తామని. వచ్చే ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ఇప్పటి నుండే పునాదులు వేసి ప్రతీ ఒక్కరినీ చైతన్యం చేస్తామని బుడిగె శ్రీకాంత్ ప్రకటించారు.

# డిసెంబర్ 7న ఆటో మోటార్ క్యాబ్ బంద్ ను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




టీ యూ సి ఐ అనుబంధ తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మరియు మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న 2024న రాష్ట్ర బందు జయప్రదం చేయాలని ఈరోజు నగరంలోని టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె లాల్ మియా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని రీత్యా ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బందును ఖమ్మం లో ఉన్న ఆటో వ్యాన్ టాక్సీ వాహనాలన్నీ బందులో పాల్గొనాలని జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు 6000 రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓలా ఉబర్ రాపిడో నిషేధించి ప్రభుత్వమే ఉచిత “యాప్”ద్వారా లాభా పేక్ష లేకుండా నిర్వహించాలని ఆర్టిఏ ఆఫీసుల్లో యూనియన్ పేర్లతో చలామణి అవుతున్న బ్రోకర్ల వ్యవస్థ రద్దు చేయాలని 5 లక్షల ప్రమాద బీమా ను వెంటనే రెన్యువల్ చేసి 10 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి ఉపేందర్ టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు కంకణాల శ్రీనివాస్ మలకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కారాగారాలను తలపిస్తున్న గురుకులాలు

మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్.....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు జైళ్లను తపిస్తున్నాయి గురుకులాల వ్యవస్థను బందికానాలుగా మార్చారు గత సంవత్సరం కాలంలో ప్రజాపాలన అని ఇందిరమ్మ రాజ్యంలో గురుకులాలల్లో ప్రభుత్వ పాఠశాలలో ఏమి జరుగుతుంది పాముకాట్ల తో కలుషిత ఆహారం తో వందల సంఖ్యలో పిల్లలు అనారోగ్యాలకు పాలవుతూ ప్రాణాలు కోల్పోతూ అరకొర సౌకర్యాలతో మానసిక క్షోభతో ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారు అయినా మొద్దునిద్రలో వున్న ప్రభుత్వం కోర్టు ముట్టికాయలతో మేల్కొన్న ప్రభుత్వంసమస్యలకు కారణాలు తెలుసుకొనక నిద్ర మత్తులో ఏమిచేయాలో దిక్కుతొచక టాస్క్ పోర్స్ కమిటీలని ఫుడ్ కమిటీలని చెప్పి సమస్యలు ప్రక్కతోవ పట్టిస్తూ పిల్లల అనారోగ్యాలతో చావుల తో అలమటిస్తున్న తల్లితండ్రుల అర్థనాదాల నడుమ విజయొత్స వాలు జరుపు కుంటూ పైచాచిక ఆనందాన్ని పొందుతుంది గురుకులాల్లో అసలేమి జరుగుతుంది..?గేట్లకు తాలాలు వేసి పోలీసులా పహారా లెందుకు.?ఎవరినీ విద్యాలాల్లోకి అనుమతించవద్దనిఅధికారికంగా నిరోధించుటకు కారణాలు ఏమిటి.?జరుగుతున్న అక్రమాలకు పిల్లల అనారోగ్యాలకు మరణాలకు ప్రభుత్వమే కారణమా అవి బయటకు వస్తాయనె ఈ నిర్బంధాలా.?ప్రభుత్వ ఆదేశాలను మీరి ఎవరినైనా లోపలికి అనుమతిస్తే అట్టి సిబ్బంది పై వేధింపులా.? అందుకే సిబ్బంది గేట్ల వద్ద పడిగాపులు కాస్తూ దండాలతో లోపలికి రావద్దని వేడుకుంటూ ఉద్యోగుల ఆర్తనాదాలా.?ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ రాజ్యం లో విద్యా వ్యవస్థలో లోపాలే లేనప్పుడు సమస్యలకు స్థానం లేనప్పుడు అడ్డంకులు నిర్భందా లెందుకు..?.

## జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు గా ఎన్నికైన రాచపల్లి సాగర్



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి సాగర్ జమ్మికుంట మండలం ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జరిగింది. సాగర్ గెలుపు పట్ల పార్టీ శ్రేణులు మరియు హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. సాగర్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మౌనిక గౌడ్ ను ఘనంగా సన్మానించిన యువజనకాంగ్రెస్ కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలెక్టెడ్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందినందుకు పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ని గురువారం రోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,శక్తి సూపర్ షి నాయకురాలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మౌనిక గౌడ్ మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తెలియజేయాలని మౌనిక గౌడ్ వారిని ఉద్దేశించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో బలిక విజయలక్ష్మి, సుర్కంటి దివ్య రెడ్డి, అనూష, అమల, శ్వేత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడమేనా ప్రజా పాలన.

మాజీ గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 05:



ప్రభుత్వ అసమర్థత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు హరీష్ రావు గారి తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు.ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి చంద్ర గౌడ్ బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులతో పాటు చంద్ర గౌడ్ పై పోలీసులు లాఠీ చార్జ్ చేసి రామచంద్రపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం అస్తవ్యస్థంగా ఉన్న రికార్డుల నిర్వహణపై అసంతృప్తి ప్రభుత్వ వైద్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తే కఠినచర్యలు తప్పవు
వైద్య సిబ్బంది పనితీరుపై విచారణకి ఆదేశిస్తా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 4 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేదిలేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువచేసేవిధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.



## ఎమ్మెల్సీ కోదండ రామ్ ఆధ్వర్యంలో జన సమితి పార్టీ లో చేరిన జనార్దన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

తెలంగాణ జన సమితి చౌటుప్పల్ కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండ రామ్ ఆధ్వర్యంలోసంగీశెట్టి జనార్దన్ పార్టీ కండువా కప్పుకున్నారు. జనార్ధన్ ను ఎమ్మెల్సీ కోదండరాం పార్టీ కండువా కప్పి సాధరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యకర్తలు గుట్టోజు ఆంజనేయ చారి పాల్గొనడం జరిగింది.

## సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హొమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హొమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృకృథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. గతంలోనూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జనాలకు పేదలకు దగ్గరవుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు.ఈ కార్యక్రమంలో కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకని యువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 05 :

మెదక్ జిల్లా. నర్సాపూర్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కారిష్టను నిరసిస్తూ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు.అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై కేటాయించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రభుత్వం వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.



## తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ యం కోదండ రెడ్డికి సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్ /జమ్మికుంట టౌన్

గురువారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నందు ప్రపంచ నేలల దినోత్సవం, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం మరియు గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్సవాల కార్యక్రమానికి యం కోదండ రెడ్డి, చైర్మన్ తెలంగాణ వ్యవసాయ కమిషన్ మరియు సభ్యులు జమ్మికుంటకు రావడం జరిగింది. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని స్వప్న కోటి వైస్ చైర్ పర్సన్ జమ్మికుంట పురపాలక సంఘం పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ డిసెంబర్ 5 ప్రజా గొంతుక.ప్రతినిధి.

వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో %బాజ% కాలనీ కి సంబంధించిన మచ్చ పాపయ్య అనారోగ్యం తో మరణించడం జరిగింది. ఇందుకు గాను మా %బాజ% కాలనీ లో ఉన్నటువంటి వాళ్లందరం కలిసి మాకు తోచిన సహాయంగా ఆర్థిక సహాయం 25,500 రూపాయలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %బాజ% కాలనీ వాసులం పాల్గొనడం జరిగింది.



# నారాయణ,శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి.

పి.డి.ఎస్.యు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫిట్స్ రోడ్డున ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుల్లూరి సింహాద్రి, ఎం.చంద్రరావు మాట్లాడుతూ వరుసగా రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని,ర్యాంకుల కోసం, మార్కుల కోసం ధనార్జన ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలని, అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించినటువంటి హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లు తక్షణమే విడుదల చేయాలని అన్నారు.చనిపోయినటువంటి విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి, పిడమర్తి భరత్, నాయకులు సంధ్య మానస, స్వప్న, నందిని, వర్షిత, మహేష్, పవన్, వినయ్, సాయి , వేణు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుక

ప్రజా గొంతుక /కేసముద్రం/ డిసెంబర్/ 5




కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో ఈరోజు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్ మరియు మాహబుబాబాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇశ్రాయిల్ దేశంలోని బెత్లహేములో కన్య మరియ గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటున్నారు. లోకమంతటని సమానంగా ప్రేమిస్తున్నాడు కనుకనే భూమధ్య పురంలో జన్మించాడు అని అన్నారు .అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షం ఉండేది అని అన్నారు. ఎం.ఎల్.ఏ. డాక్టర్ భూక్య మురళీ నాయక్, డాక్టర్ ప్రీతా జడ్సన్ క్రిస్మస్ కేక్ కట్ చేశారు.జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు ఈ వేడుకలో కేసముద్రం ఎస్ .ఐ. మురళీ ధర్ రాజ్, కేసముద్రం ఏ.యం.సి చైర్మన్ గంటా సంజీవరెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్, వసంతరావు, యాదగిరి, డి.సి.సి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బండారి వెంకన్న, పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కేసముద్రం పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్,జల్లె ఇశ్రాయేలు, కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్,వల్లాల కాశ్మీనాథ్,పిల్లి సారంగపాణి,కాలెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# “రేవంత్ రెడ్డి ది యువ వికాసం కాదు,యువ విద్రోహం”

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్




హైదరాబాద్:,బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద గురువారం ఉదయం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు హామీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. యువ వికాసం పేరుతో పెద్దపెల్లి సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, బీజేపీ కార్యకర్తలు ముఖ్యమంత్రి చిత్రపటాలకు మూసినీళ్లతో (మురికి నీళ్లతో) అభిషేకం చేశారు.మహేందర్ మాట్లాడుతూ, “గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసింది. యువ వికాస సభ పేరుతో రేవంత్ రెడ్డి యువతను అవమానించడమే జరుగుతోంది’’ అని అన్నారు.రేవంత్ రెడ్డి యువతను, మహిళలను, విద్యార్థులను, వికలాంగులను ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్నాడని ఆరోపించారు.కిషన్ రెడ్డి వంటి కేంద్ర మంత్రులను అవహేళన చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో మహేష్, కుమార్ యాదవ్, తరుణ్ రెడ్డి, సంతోష్, ఇతర బీజేవైఎం నాయకులు, జిల్లా అధ్యక్షులు నితిన్, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, రాజకుమార్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను,పరిష్కరించకపోతే, బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు “ఇప్పటికైనా యువతను మోసం చేయడం ఆపి, ఇచ్చిన హామీలను అమలు చేయండి. లేకపోతే యువత మీ అబద్ధాలనుతిప్పికొడుతుంది,” అంటూ మహేందర్ తీవ్ర హెచ్చరికలు చేశారు. బీజేవైఎం తన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

# పాడి కౌశిక్ రెడ్డిఅరెస్ట్.పోలీసుల అదుపులో హరీశ్‌రావు

శేరిలింగంపల్లి ప్రతినిది: డిసెంబర్ 5, (ప్రజాగొంతుక)



హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బుధవారం కేసు నమోదు చేసిన పోలీసులు.. గురువారం ఆయనను అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తమ విధులకు ఆటంకం కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డితోపాటు మరో 20 మంది ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలోనే గురువారం ఉదయం కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్దకు భారీగా పోలీసులు చేరుకుని అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలస్ స్టేషన్‌కు తరలించారు. కౌశిక్ రెడ్డిపై బీఎన్ఎస్ 57, 126(2), 132, 224, 333, 451(3), 191(2), %తీ/ష 190, తీ/ష%3(5) సెక్షన్ల కింద బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కౌశిక్ రెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు హరీశ్ రావు ప్రయత్నించగా.. పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఇంటి గేట్లు దూకేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపారు.ఆ తర్వాత హరీశ్ రావును గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడ్నుంచి తరలించారు. అయితే, హరీశ్ రావును తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకునేందుకు కార్యకర్తలు యత్నించారు. ఆ తర్వాత కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

# 6 అబద్ధాలు.. 66 మోసాలు’ పేరిట చార్జిషీట్

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల సుధాకర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కాంగ్రెస్ ది గ్యారెంటీల గారడీ అని,ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి ఎన్నికల తర్వాత గారడీలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల సుధాకర్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై ‘6 అబద్ధాలు 66 మోసాలు’ పేరిట చార్జిషీట్ పార్టీ నాయకులతో కలిసి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమ కూర్చుకోవాలో కనీసం రోడ్ మ్యాప్ కూడా లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు తాము తెలంగాణకు అది చేశాం ఇది చేశాం అని మాయ మాటలు చెప్పి ఏడాది కాలం ఎల్లదీసారని విమర్శించారు.ఎన్నికల మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామన్నారని, ఇప్పటివరకు ఒక్కొరికి రూ.27,500 ప్రభుత్వం బాకీ పడిందని వివరించారు. హామీలను అమలుచే యకపోతే ప్రజలు ప్రభుత్వాన్ని క్షమించరని హెచ్చరించారు. హామీల అమలుపై కాంగ్రెస్సు ప్రజలు నిలదీయాలని కోరారు. ఈనెల 8వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను నిరసిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించబోతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగరాజు, మాంగ్య నాయక్, బాలాజీ, జానకి, కొండల్ రెడ్డి, శ్రీను నాయక్, గణేష్ మోడీ, మండల అధ్యక్షులు పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేయాలి

/ బడుగు లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టిడిపి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య స్వర్గీయ వెలిమినేటి మాధవ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ 2024, 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాని టిడిపి పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య శ్రీకారం చుట్టినారు. వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరినారు ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని కార్యకర్తలకు ఇచ్చి మనోధైర్యాన్ని నింపుతూ గ్రామాల ప్రయోజనాల కొరకు కార్యకర్తలని సిద్ధం కావాలని కోరినారు ఇప్పటివరకు ఉమ్మడి రాష్ట్రాలలో సుమారు 65 లక్షల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని తెలిపినారు. మన ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ కనుల ముందు కనిపిస్తూ ఉంటాయి సభాధ్యక్షులుగా:మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ వర్కాల వెంకటేశం గౌడ్ పాశం రఘుపతి బొమ్మిరెడ్డి మల్లారెడ్డి తడిక కోటేష్ గోగినేని కృష్ణ తేజ ముత్యాల పాపిరెడ్డి గుమ్మడి అంజిరెడ్డి తూర్పునూరు శీను చెరుకు అశోక్ బోదుల గణేష్ గుర్రం నరసింహ అంతటి కృష్ణయ్య బండారు నరసింహ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిక్షయశివిర్ కార్యక్రమంపై శిక్షణా తరగతులు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






(పాల్వంచ) జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అధ్యక్షతన సమావేశపు హాలు నందు100 రోజుల క్షయ వ్యాధి ప్రచార కార్యక్రమం నిక్షయశివిర్ కార్యక్రమంపై శిక్షణా తరగతులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ గణ (ప్రపంచ ఆరోగ్య సంస్థ) క్షయ వ్యాధి నిపుణులు మాట్లాడుతూ దేశంలో 347 జిల్లాలను ఎంపిక చేశారు అందులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కూడా ఉన్నది కాబట్టి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయిలో లో అన్ని పంచాయతీలలో క్షయ వ్యాధి పై ప్రచారం చేస్తూ క్షయ వ్యాధి అనుమానితుల స్క్రీనింగ్ చేయాలని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస్ బ్యాక్టీరియాలజిస్ట్ ఎస్ టి డి సి హైదరాబాద్ జిల్లాలో ఉన్న పంచాయతీలన్నీ టీబీ ముక్త్ పంచాయితీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. . క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, చాతిలో నొప్పి, అలసట, రాత్రులు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం, మెడలు దగ్గర చంకలు గజ్జల్లో గడ్డలు వంటివి వంటి ఉన్నట్లయితే దగ్గర్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు వెళ్తే తెమాడ పరీక్ష, ఎక్స్రే పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చునని క్షయ వ్యాధిగ్రస్తుడు మందులు వాడుతున్నంతకాలం పోషకాహార నిమిత్తము ప్రభుత్వం వారు ?1000 పేషెంట్ ఖాతాలో చెమ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ సాయి కళ్యాణ్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ టి ఈ పి , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన ఏ ఏ ఎం, ఎం ఎల్ హెచ్ పీస్, క్షయ అలర్ట్ ఇండియా ఎన్జీవోస్ పాల్గొన్నారు , పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడీ కౌశిక్ రెడ్డి అరెస్ట్ సరైన పద్దతి కాదు.

దళిత బంధు సాధన సమితి ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



గురువారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని హుజురాబాద్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి మరియు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని దళితబందు సాధన సమితి హుజురాబాద్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్ప అని అడుగుతున్నాం మొన్న మా దళితబందు కోసం హుజురాబాద్ లో ధర్నా చేసినప్పుడు కౌశిక్ రెడ్డి పై ఈ పోలీస్ యంత్రాంగం దురుసుగా ప్రవర్తించారు అలాగే నిన్న బంజారాహిల్స్ లోని కౌశిక్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యుల ఫోన్ టాపింగ్ చేస్తున్నారని ముఖ్యమంత్రి పై దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లిన క్రమంలో సిఐ మరియు ఎంఎల్ఏ కి చిన్న వాగువాదం జరిగిన అనంతరం దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దానికి సిఎం పై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయకుండా గురువారం రోజు ఉదయం కౌశిక్ రెడ్డి ఇంటిని ముట్టడించిన పోలీసులు అక్కడికి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు ని కూడా అరెస్ట్ చేయడాన్ని సరైన పద్దతి కాదని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు అరెస్ట్ చేసిన ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి మరియు హరీష్ రావు లను వెంటనే బెశరత్ గా విడుదల చేయాలనీ దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ తరుపున హెచ్చరిస్తున్నాం లేని పక్షంలో రానున్న రోజుల్లో కౌశిక్ రెడ్డి కి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలు చేయడానికి వెనకడుగు వేయబోమని దళితుల అగ్రహానికి గురి కావద్దని ప్రభుత్వనికి తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి హుజురాబాద్ సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, దసరాపు నాగరాజు, ఇనుగాల బిక్షపతి పాల్గొన్నారు.

## లయన్ కాసుల వెంకటేశం సరస్వతి దంపతులకు వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గురువారం రోజున లయన్ కాసుల వెంకటేశం సరస్వతి వివాహ వార్షికోత్సవ సందర్భంగా చౌటుప్పల్ లోని గవర్నమెంట్ హాస్పటల్లో పేషంట్లకు ఉదయం 8 గంటలకు అల్పార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ చౌటుప్పల్ సేవ ప్రెసిడెంట్ కొసనం రామ్ రెడ్డి ట్రెజరర్ ఎండి అత్తర్ పాషా చాటర్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా జోన్ చైర్ పర్సన్ నాంపల్లి రమేష్ కామిశెట్టి చంద్రశేఖర్ లయన్ మంగయ్య తదితరులు కాసుల వెంకటేశం సరస్వతి దంపతులకు వివాహ వార్షికోత్సవ శు భాకాంక్షలుతెలియజేశారు. మరియు పేషంట్లు పాల్గొనడం జరిగినది.

## ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి ఎంసిపిఐయు డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.







ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తుంగల తొక్కి 66 అబద్ధాలతో పరిపాలన సాగిస్తున్నాడని ప్రజా విశ్వాసాన్ని వమ్ము చేస్తూ విశ్వాసం కోల్పోతున్న ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా పదేపదే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నమని బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రచారం చేసుకుంటూ పోతే మీకు రానున్న కాలంలో ప్రజలు ఇంటికి పంపిస్తారని అన్నారు. సందిట్లో సడే మీయలాగా మీ పరిపాలన వైఫల్యాలను ఆసరాగా చేసుకుని మతోన్మాద పార్టీ బలపడుటకు కారణం అవుతున్నదని కేంద్రం లో ఉన్న ప్రభుత్వంపై అన్ని ప్రతిపక్షాలతో కలిసి పోరాడండి నిధులు తప్పకుండా వస్తాయి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలయ్యేంతవరకు ప్రజా ప్రతినిధుల వేతనాలను ఇంకా దుబారా ఖర్చులను ప్రచార అంగు ఆర్భాటాలను తగ్గించండి కోట్లకు పరిగెత్తిన సంపనున్నులపై రాష్ట్ర అభివృద్ధి పేరుతో 100 కోట్ల పై ఉన్న వారిపై ప్రత్యేక ట్యాక్సీ వేయండి ప్రజా అభివృద్ధి మీ లక్ష్యమైతే మన రాష్ట్ర వనరులలో మన తెలంగాణను దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేయవచ్చని వారు అన్నారు వికలాంగులకు నాలుగు వేల నుండి 6 వేలకు పెన్షన్ను పెంచాలని పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని కౌలు రైతులకు కార్డులు ఇచ్చి సంవత్సరమునకు 15వేల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఇవ్వాలని కోరారు. 10 ఎకరాలు కలిగి అర్హులైన రైతులకి తక్షణమే రైతు బంధు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి 5000 ఇవ్వాలని రేషన్ కార్డులు లేని వారికి తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలని ఇంటి స్థలాలను ఇచ్చి ఇండ్లు కట్టించే విధంగా సహకరించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో రాష్ట్రంలో రద్దీగా నడుస్తున్న బస్సు ప్రయాణ వ్యవస్థలో మౌలిక మార్పు తేవాలని వారగ దర్శకంగా అమలు చేయాలని బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని రద్దు చేసిన 3000 బస్సులను పునరుద్ధరించాలని రద్దీకి తగ్గినట్టుగా బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు నలుగురి రమేష్, లింగంపల్లి ఓంకార్, నరసయ్య, బండారి బిక్షం, వైభవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ నసీర్ జన్మదిన వేడుకలు



ప్రజాగొంతుక,చౌడాపూర్: గురువారం రోజున చౌడాపూర్ మండల రిపోర్టర్ నసీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన చౌడాపూర్ మండల పత్రిక విలేకరులు. ఈ కార్యక్రమం లో భాగంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా నాకు ప్రత్యక్షంగా గాను పరోక్షంగా గాను జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు. మీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడు నాపై ఇలాగనే ఉండాలని మాట్లాడడం జరిగింది.

## త్వరలోనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 05



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రజా విజయోత్సవాల సందర్భంలో నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, కాట్రపల్లి, రాజుపల్లి, అప్పయ్యపల్లి, హుస్సేన్ పల్లి గ్రామాలతో పాటు శాయంపేట మండల కేంద్రంలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకోవడం మనందరి బాధ్యత గ్రామాలల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంతో బాధ్యతతో నిర్వర్తిస్తూ ముందుకు సాగుతుందని,అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికీ చేరేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని త్వరలోనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేలా ప్రజా ప్రభుత్వం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,మండల యూత్ అధ్యక్షులు సాదు నాగరాజు, సీనియర్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి చిందం రవి,సామ మధుసూదన్, మారేపల్లి క్రాంతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ జన్మదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డా. డాక్టర్ రాము మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు సాధించాలని, తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము, స్టాఫ్ నర్స్ శంకరమ్మ ,ఏఎన్ఎం పద్మ ,రాజేశ్వరి, కవిత, డిఇఓ స్ఫూర్తి, ఎల్ టి స్పందన, సుదర్శనం ,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు షీ టీం బృందంపై అవగాహన సదస్సు.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 05:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శివంపేట మండల ఎస్ఐ మధుకర్ రెడ్డి, షీటీం బృందాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చైల్డ్ ప్రొడక్షన్, బాలల అక్రమ రవాణా, సైబర్ నేరాలు,బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థి,విద్యార్థులకు తెలిపారు.

## బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన విద్యాధికారి

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి..మంద అశోక్

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖధికారి కె రవిబాబు ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల ఇంటర్ బోర్డ్ కమీషనర్ డి ఐ ఈ ఒ లు మరియు ప్రిన్సిపాల్స్ తో జరిగిన సమవేశం తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే విధంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్యలతో గంటపాటు సమావేశమయ్యారు. చదువు లో ముందు ఉండటానికి పరీక్షల బత్తిడిని ఎదుర్కోటానికి విద్యార్థులకు పలు సూచన లు చేశారు. చదువులో వెనకబడిన విద్యార్థులను ఏవిధంగా పరీక్షలకు సంసిద్ధం చేయలో సిబ్బందికి వివరించారు. సైన్స్ ఆధ్యాపకులను ప్రాక్టికల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ను సిబ్బందిని వారు ఎదుర్కొనే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఇంటర్ విద్యార్థులు పరీక్షల ఒత్తిడి ఎదుర్కోవడానికి కల్పించిన టెలిమానస్ గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల సేవనం జీవితాలను అతలాకుతలం చేస్తుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దిలీప్ రాజ్ కి శుభకాంక్షలు తెలిపిన వేలేరు ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘణపూర్/ ప్రతినిధి





వర్ధన్నపేట నియోజకవర్గ %మీూా ఖ=% నాగరాజు కుమారుడు %ఖ=% దిలీప్ రాజు హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా జంగా రాఘవ రెడ్డి ఆదేశానుసారం అభిమానులు నిర్వహించిన ర్యాలిలో సద్దాం హుస్సేన్ పాల్గొని దిలీప్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, వేలేరు ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్, వర్ధన్నపేట, మడికొండ, కడిపికొండ, భట్టుపల్లి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా పాలన లో పాలనవ్యవస్థ అస్తవ్యస్తం

ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులుమాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం అక్రమ అరెస్టులను ఆపకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు...

## ఎమ్మెల్యేఅరెస్ట్తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ ని తీవ్రంగా ఖండించిన జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్రమంగా హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ చేయడమే కాకుండా సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు అరెస్ట్ చేయడం అన్యాయం అని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పి ఎ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య,గాజుల భాస్కర్,పాతకాల రమేశ్, బి ఆర్ ఎస్ నాయకులు మద్ది సంపత్,భోగం వెంకటేష్, వార్డ్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గుంపు మేస్త్రి పాలన

అరాచక పోలీసు రాజ్యం రాజ్యమేలుతుంది ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రౌడీ రాజ్యం నడిపిస్తున్నారుఎలాంటి కారణాలు లేకుండా అరెస్టు చేయడం.... ఇదేనా ప్రజాస్వామిక విధానంప్రజలు చేసిన చిన్న ఏమరుపాటతో.... ఏడాది పాలన అట్టర్ ఫ్లాప్ అయ్యింది తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రాష్ట్రంలో గుంపు మేస్త్రి పాలనలో ఓ అరాచక పోలీసు రాజ్యాన్ని నడుపుతున్నారు.. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ దౌర్జన్య పూరితంగా రౌడీ రాజ్యం నడుస్తుంది.. పోలీసు కాంప్లేంట్ చేయడానికి పోలీసు స్టేషన్ కు వెళ్తే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పైన ఉల్టా అక్రమ కేసులు.. దౌర్జన్య పూరితంగా అరెస్టు..సహచర పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావ్ ను, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ను ..ఇతర ముఖ్య నాయకులను ఎలాంటి కారణాలు లేకుండా అరెస్టు చేయడం.. ఇదేనా ప్రజా పాలన, ఇదేనా ప్రజాస్వామ్య స్ఫూర్తి.. రాష్ట్రంలో రాజ్యాంగ బద్దంగా పాలన కొనసాగుతోందా..ఒక సీనియర్ నాయకుడు మాజీ మంత్రి, ప్రస్తుతం సిద్దిపేట శాసన సభ్యులు.. ఆయనను పట్టుకొని ఒక సాధారణ కానిస్టేబుల్ బెదిరించే దుర్మార్గం.. ఇంత తొందరగా తెలంగాణలో ఇంతటి దారుణమైన పరిస్థితి, దుస్థితికి వస్తుందని ఎవరూ ఊహించలేదు.. కాంగ్రెస్ పార్టీ గుంపు మేస్త్రి నియంత పాలనలో ఇంతటి అరాచకం కొనసాగుతోంది.. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, వారు చేసిన చిన్న ఏమరుపాటు ఈరోజు ఇంతటి దారుణానికి దారితీసింది..ఏడాది పాలన అట్టర్ ఫ్లాప్ అయ్యింది.. ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత, అసహనం వ్యక్తం అవుతోంది..ఈ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు..గత కేసీఆర్ పాలనలో ప్రశాంతంగా శాంతియుతంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లిన తెలంగాణాలో ఈ అరాచక గుంపు తెలంగాణాను అడుగడుగునా వెనక్కి నెడ్తూ.. పోలీసు రాజ్యంగా మార్చింది.. ఎక్కడ చూసినా ఆత్మహత్యలు, ప్రశ్నించే వారిపై దొంగ కేసులు.. ఈ కాంగ్రెస్ పార్టీకి మూడింది.. మరో పోరాటానికి తెలంగాణ సిద్ధం అనే పోరాట స్ఫూర్తి కి ఊతమిచ్చే సమయం ఆసన్నమైనదిగా ప్రస్తుత పరిస్థితులలో కనిపిస్తుంది. పోరాటాల పునాదులను ఏర్పరుచుకుని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించి, అప్పటి కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ కు ఉద్యమాలు కొత్తేం కాదని, ప్రజల కోసం, రాష్ట్ర శాంతి భద్రతల కోసం ఉద్యమ పోరాటం చేయడంలో ముందుంటుందని మాజీ తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

# మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తన్వీర్ మర్రి మొక్క నాటారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జన్మదిన సందర్భంగ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య డాక్టర్ తన్వీర్ చేతులమీదుగా మర్రి మొక్క నటించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ఈ మర్రి మొక్క వటవృక్షం కావాలని ప్రజలకు పక్షులకు గాలి నీడ ఫలములు అందించాలని ఉన్నారు డాక్టర్ తన్వీర్ మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటి చెట్లను పెంచడం వీరు చేసే సేవా భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని నల్లగొండ సమ్మయ్యను అభినందించారు ఆరోగ్య మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్ సంజీవ, ఏఎన్ఎం యాకలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశం, ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టులను ఖండించిన కొందుర్గ్ మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ

ప్రజా గొంతుక /షాద్‌నగర్:




రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.రామకృష్ణ మాట్లాడుతూ, "ఒక యువ ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారన్న సమాచారం తెలుసుకుని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య" అని అన్నారు."అధికారిక వ్యవస్థను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ఎసరు పెట్టడమే," అని తీవ్రంగా మండిపడ్డారు.రామకృష్ణ"రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టడం కాకుండా ప్రతిపక్ష నాయకులను బెదిరించి, అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరం," అని అభిప్రాయపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ వంటి చర్యలను ఖండిస్తూ, "ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది," అని విమర్శించారు.బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధం:రామకృష్ణ స్పష్టం చేస్తూ, "బీఆర్ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు ఇటువంటి బెదిరింపులకు భయపడరు. ప్రజా సంక్షేమం కోసం జరుగుతున్న పోరాటాన్ని ఎవరూ అడ్డుకోలేరు," అని పేర్కొన్నారు."ప్రభుత్వ హామీల అమలు కోసం, అవసరమైతే జైలు కూడా వెళ్ళేందుకు సిద్ధం," అని హామీ ఇచ్చారు."అరెస్టు చేసిన మా నాయకులను వెంటనే విడుదల చేయాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రరూపం దాలుస్తాయి," అని హెచ్చరించారు.రామకృష్ణతమ పార్టీకి మరియు నాయకులకు న్యాయం కోసం ప్రజల మద్దతుతో బలమైన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. "ప్రజా హక్కుల కోసం నిరంతరం ప్రజా క్షేత్రంలో అడుగుతూనే ఉంటాం," అని స్పష్టం చేశారు.

# ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కోర్టు న్యాయవాది మట్టయ్య ,ప్రతాప్ నాయక్ సంఘీభావం తెలిపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ కొండమీది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికి విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రెసెంటేషన్ ఇచ్చినప్పటికీ, ధర్నా నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనందున నాలుగు రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రా ప్రభుత్వం స్పందించి వెంటనే నిరుపేదలైన బిసి,ఎస్సి,ఎస్టీలకు నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, నిరుద్యోగ్నుకు ఉపాధి, అర్హులైన వారికి సాగునీటి వసతి గల ఎకరం భూమి, అర్హులైన వరికి 200 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆమరణ నిరాహారదీక్షకు సైతం పునుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ విజయరామరాజు, నిరంజన్ యాదవ్, సైదులు మహారాజ్, మునగాల మండల కన్వీనర్ నరేష్ మహారాజ్, మండల నాయకులు అంబేద్కర్, పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో చర్చించే స్థాయి నీది కాదు

సూరంశెట్టి కిషోర్‌బి ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ.శ్రీధర్ రెడ్డి నువ్వు నిజాలు తెలుసుకొని వాస్తవాలు మాట్లాడాలి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కూడా అవ్వకముందే ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగు హామీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందిమీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకొచ్చి 11 సంవత్సరాలయింది. మీతో పొత్తు పెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీ ఐదు సంవత్సరాలు క్రితం రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదు, పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి మోసం చేసినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదు, నిరుద్యోగులకు నిరుద్యోగి భృతి ఇస్తానని చెప్పి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మోసం చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదు, కేంద్రంలో మీ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విదేశాలలోని నల్ల డబ్బులు తీసుకువచ్చి పేద ప్రజల అకౌంట్లో డబ్బులు వేస్తానని చెప్పి జన్ ధన్ బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించి మోసం చేసింది మీరు కాదా కేంద్రంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత గ్యాస్ ధరలను పెంచి గ్యాస్ బండను 1200 రూపాయలు చేసింది మీరు కాదా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేదలపై భారం వేసింది మీ ప్రభుత్వం కాదా రైతులపై నల్ల చట్టాలను తీసుకువచ్చి అతని అంబానీ అదాని లకు మేలు చేయాలని చూసింది మీరు కాదా రైతులు తిరగబడితే ఆ నల్ల చట్టాలను రద్దు చేసుకున్నది మాట వాస్తవం కాదా ఇటీవల రాష్ట్రాల్లో ఎన్నిక జరిగిన మూడు రోజుల్లోనే 3 వంతులు రైతులకు ఉపయోగపడే మందు కట్టలపై ధరలు పెంచింది బిజెపి ప్రభుత్వం కాదా ఈ 11 సంవత్సరాల్లో మీరు ఏం పీకారో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక సంవత్సరంలో ఏం చేసిందో చర్చకు మేము సిద్ధం తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణకు కనీస 100 రూపాయలు అయినా మీరు కేంద్రం నుంచి నిధులు తీసుకు వచ్చారా మీ బీజేపీ పొత్తు వున్నా రాష్ట్రాలకు మీరు ఇస్తున్న నిధులు ఎంత ఇస్తున్నారు, పొత్తులేని మిగతా రాష్ట్రాలకు ఎంత నిధులు ఇస్తున్నారో మీ కేంద్ర మంత్రులను తీసుకురా భట్టి తో చర్చకు రమ్మను చర్చిద్దాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనైనా లేక మీ బీజేపీ పార్టీ కార్యాలయంలో నైన ఎక్కడైనా సరే చర్చకు సిద్ధంఅని అన్నారు.ఈ కార్యక్రమంలో మధుర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ నాయకులు బోల్లెద్దు రాజేంద్ర మైలవరపు చక్రి పుట్ట పుల్లారావు మాజీ సర్పంచ్ మదార్ సాహెబ్ మొదలగు వారు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 05

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో వచ్చిన ఆరు నెలల్లోనే 11,062 ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా, సింగరేణిలో కారుణ్య నియామకాలు,7090 కి పైగా మెడికల్ ఉద్యోగాలు,8300కి పైగా రెసిడెన్షియల్ ఉద్యోగాలతో పాటు ఇంకా అనేక ఉద్యోగాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాపాలనలో త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఈ ప్రజా విజయోత్సవాల సందర్భంలో గ్రామాలల్లో జరిగిన అభివృద్ధిని నెమరువేసుకోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500రూ కే గ్యాస్ సిలిండర్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు ప్రజలకు ప్రజా పాలనలో ప్రభుత్వం అందేలా చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర,ఏవో గంగా జమున, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుదిపాల బుచ్చిరెడ్డి ,పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల చక్రవాణి పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్,మండలం, నియోజకవర్గాలలో , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు వేణు గౌడ్, వాకిటి భాస్కర్, కె మహేష్,

శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే వాకటి శ్రీహరి

ప్రజా గొంతుక ప్రతినిధి : ఈ మక్తల్ నియోజకవర్గం డిసెంబర్ 05



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని ఇటీవల నిర్వహించిన పార్టీ అంతర్గత ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించి గెలుపొందారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ మక్తల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్ ఉట్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే మహేష్ కు శాలువతో సత్కరించారు స్థానిక శాసనసభ్యులు శ్రీ డా. వాకిటి శ్రీహరి మరియు ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతు మండలంలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలకు యూత్ నాయకులు అందరికీ అనుకూలంగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని. అనారు తమపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## షాద్ నగర్ నియోజకవర్గ లంబాడి హక్కుల పోరాట సమితి - యువజన విభాగం అధ్యక్షుడిగా అంగోత్ సంజు నాయక్

నియామక పత్రం అందజేసిన లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాంబాల్ నాయక్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం దేవుని గుడి తండాకి చెందిన ఆంగోతు సంజు నాయక్ ని లంబాడా హక్కుల పోరాట సమితి యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించిన లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాంబాబు నాయక్ గారు. సామాజిక చైతన్యం ప్రజాసేవయే పరమావధిగా భావించి పుట్టిన జాతి కోసం తనదైన సహాయ సహకారాలు అందించాలని, లంబడాలా అభివృద్ధి, హక్కుల కోసం నిరంతరం కృషిచేయాలని కోరారు.

## హాస్పటల్ ఓపెనింగ్ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు శ్రేణులు




ప్రజా గొంతిక పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ తేదీ 5 12 2024 గురువారం పెబ్బేరు ముంచిపాలిటీలో సుబ్బయ్య శెట్టి గారి ఆధ్వర్యంలో నేడు నూతనంగా ప్రారంభించిన జనని సురక్ష హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఇట్టి ఇట్టి ప్రారంభోత్సవం పూజ కార్యక్రమం లో పాల్గొని అభినందనలు తెలిపి హాస్పటల్ యజమాన్యాన్ని సాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసు గౌడ్ కౌన్సిలర్ అశ్విని సత్య నారాయణ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్ జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ జిల్లా బీసీ సేల్ నాయకులు రాములు యాదవ్ మైనార్టీ నాయకులు వకీల్ మండల నాయకులు యుగేందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ పెబ్బేరు మున్సిపాలిటీ తేదీ 5 12 2024 గురువారం రోజు

## దేవరకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కిన్నెర హరికృష్ణ

**ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి :**



దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన కిన్నెర హరికృష్ణ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి రెండవసారి ఎన్నికకు సహకరించిన నా రాజకీయ గురువర్యులు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే బాలునాయక్ వెన్నంటూ ఉంటూ ముందుకు సాగుతూ 2007 నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి భాగంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా ఎన్నికై ఎమ్మెల్యే బాలునాయక్ ప్రోత్సహంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకోసం పనిచేస్తూ అంచలంచలుగా రాజకీయంగా ఎదుగుతూ వచ్చానని అన్నారు, నాలుగు సంవత్సరాలపాటు ఎన్ ఎస్ యు ఐ లో పనిచేసి 2012లో యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షునిగా కొనసాగా నని ఆయన అన్నారు 2020 జాతీయ యువజన కాంగ్రెస్ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో బాలునాయక్ ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఘనవిజయం సాధించానని అనంతరం దేవరకొండ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నీ బలోపేతం చేస్తూ,నాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రధాన అనుచరుడుగా వ్యవహరిస్తున్నారు గత ప్రభుత్వం పై ఎన్నో పోరాటలు చేసిన ఘనత కిన్నెర హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకుని బాలునాయక్ కి అత్యంత నమ్మకస్తుడిగా ఎదిగారు గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో ఎమ్మెల్యే బాలునాయక్ ప్రోత్సాహంతో పోటీలో నిలిచారు, బుధవారం సాయంత్రం వెలువడిన ఫలితాలలో రెండోసారి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షునిగా ఘన విజయం సాధించాడు.

## మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులను

తీవ్రంగా ఖండించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, బీఆర్ఎస్ యువ నాయకుడు జి. విజయ్ కుమార్

ప్రజా గొంతుక /హైదరాబాద్:



తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి. విజయ్ కుమార్ , మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఒక యువ ఎమ్మెల్యేపై అక్రమ కేసు నమోదు చేయడమే కాకుండా, ఆయనను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రిని అరెస్టు చేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య" అని అన్నారు"అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ప్రభుత్వానికి ప్రజాస్వామ్య బద్ధమైన విలువలు గుర్తుండాలి," అని హెచ్చరించారు.ఫోన్ ట్యాపింగ్ అంశంపై తీవ్ర విమర్శలు:"ప్రతిపక్ష నేతలను అణగదొక్కేందుకు ఫోన్ ట్యాపింగ్ వంటి దురాగత చర్యలకు పాల్పడడం దురదృష్టకరం," అని ఆయన అన్నారు."ఇది ప్రజా హక్కులను హరించే ప్రయత్నం. ఇది ఏ విధంగానూ అంగీకారయోగ్యం కాదు," అని పేర్కొన్నారు."మా నాయకులు అక్రమ అరెస్టుల గురించి భయపడరు. ప్రజల హక్కుల కోసం, ప్రభుత్వ హామీల అమలుకు నిరంతరం పోరాడతాము," అని విజయ్ కుమార్ గారు తెలిపారు."మా నాయకుల విడుదల కోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉద్యమం చేపడతారు," అని తెలిపారు."అవసరమైతే జైలుకైనా సిద్ధంగా ఉన్నాం, కానీ ప్రజల హక్కులను కాపాడతామనే నమ్మకంతో ముందుకు సాగుతాం," అని స్పష్టం చేశారు."ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం వారిని బెదిరించడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించడం శోచనీయ చర్య. పాలనపై దృష్టి పెట్టడం ముఖ్యమని రేవంత్ రెడ్డి గారికి గుర్తుచేస్తున్నాం," అని పేర్కొన్నారు."మా నాయకుల విడుదలకు అవసరమైన అన్ని విధాలా పోరాటం చేస్తాం. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పునరుద్ధరించేందుకు మా కృషి అజరామరం," అని జి. విజయ్ కుమార్ తన ప్రసంగాన్ని ముగించారు.

## మంచిర్యాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సకల జనుల సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు






ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

కేంద్రంలో గురువారం ప్రజాపాలన విజయోత్సవాల్లో మంచిర్యాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారుఅనంతరం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొట్టమొదటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చెయ్యడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ నష్టాలో ఉండగా ప్రజా ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తుందని పేర్కొన్నారుఆర్టీసీ యజమానులు, కార్మికులు ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్టీసీ యజమాని జనార్ధన్, వెల్ఫేర్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## రైతును ఘనంగా సన్మానించిన -కాంగ్రెస్ నాయకులు



**ప్రజా గొంతుక పెబ్బేర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన వరి సన్నరకాలకు ?500/- బోనస్ పథకం ద్వారా పెబ్బేరు మున్సిపాలిటీ లో అధిక వరి సాగుచేసిన రైతు ఎల్లారెడ్డి గారికి అందిన బోనస్ ?1,70,000(ఒకలక్ష డెబ్బై వేలు), అధిక మొత్తం లో అతని ఖాతాలో పడటంతో ఇట్టి రైతును నేడు పెబ్బేరు మార్కెట్ కార్యాలయంలో శాలువా తో ఘనంగా సన్మానించి అభినందించారు, అనంతరం ఎల్లారెడ్డి గారు మాట్లాడుతూ రైతును రాజును చేయూలానే సంకల్పం తో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బోనస్ పథకం రైతులకు ఎంతో మేలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా %ాజ% సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సిలర్ అశ్విని సత్యాన్నారాయణ, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, మైనార్టీ నాయకులు షకీల్, మండలం సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి,వినయ్, %ఖ%. రాము,నరేష్ నాయుడు,వెంకటన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎం డ్రైవర్ కార్మికునికి న్యాయం చేసిన రవీ సింగ్..

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు.

డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించారు. డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవీసింగ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా ఎర్ర కృష్ణ జాంభవ్ నియామకం.

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



యువజన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి గా దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన,న్యాయవాది ఎర్ర కృష్ణ జంభవ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క అవకాశం కల్పించిన దేవరకొండ ఏమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పతకాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరువయ్యే విదంగా గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

# కోందుర్గు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగులపల్లి శివకుమార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా,





షాద్ నగర్ నియోజకవర్గంలో కోందుర్గు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నాగులపల్లి శివకుమార్ ఎంపిక కావడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులుగా పవన్ మరియు సాబేర్ బాధ్యతలు స్వీకరించారు.ఎమ్మెల్యే శంకర్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు:గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కోందుర్గు మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి శివకుమార్, ఉపాధ్యక్షులు పవన్, సాబేర్ తదితరులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఎమ్మెల్యే శంకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి పూలమాలతో సత్కరించి, వారిని అభినందించారు. 490 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నాగులపల్లి శివకుమార్ మాట్లాడుతూ, తన గెలుపుకు కారణమైన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, సీనియర్ నేతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.సీనియర్ నేత పురుషోత్తం రెడ్డి అభినందనలు:సీనియర్ నేత పురుషోత్తం రెడ్డి, తదితరులు శివకుమార్, పవన్, సాబేర్ తదితరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలో యువజన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.కొందుర్గు మండల యువజన కాంగ్రెస్ నాయకత్వం కొత్త జోష్‌తో,ముందుకుసాగుతుందని, గ్రామీణ అభివృద్ధి, యువత సంక్షేమం కోసం పనిచేస్తామని శివకుమార్ వెల్లడించారు.

## ప్రశ్నించే గొంతును నొక్కాలనుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రజల ప్రశ్నించే హక్కును అణిచివేసే ప్రయత్నం చేస్తోందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ తీవ్ర విమర్శలు చేశారు.హరీష్ రావు, కౌశిక్ రెడ్డి శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి గృహ నిర్బంధం:కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేను ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదుపై గృహ నిర్బంధం చేసి, పోలీసులు దౌర్జన్యంగా తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేయడం దారుణమని పేర్కొన్నారు. ఈ ఘటనపై మద్దతు తెలిపేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును కూడా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం హక్కు:రాంబల్ నాయక్ మాట్లాడుతూ, "ప్రతిపక్షం ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన హక్కు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని అణిచివేయడానికి తప్పుడు కేసులు పెట్టి, అరెస్టులు చేస్తోంది" అని విమర్శించారు."మీరు (ప్రభుత్వం) చేసే తప్పులకు న్యాయసమ్మతం ఉంటుంది, కానీ మేము ప్రశ్నిస్తే దాన్ని తప్పుడు కేసులుగా మలచడం దారుణం" అని ధ్వజమెత్తారు.కేసుల ముసుగులో అణచివేత:కౌశిక్ రెడ్డి చేసిన ఫిర్యాదుపైపోలీసులుస్పందించకపోవడం, కానీ ఒక సామాన్య వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో హరీష్ రావుపై సెక్షన్లు పెట్టి అరెస్టు చేయడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు."ప్రజలను భయపెట్టడమే మీ పాలన వ్యూహమైతే, అది మీ విధ్వంసక పాలనకు ముగింపు ఘడియలు తెస్తుంది" అని హెచ్చరించారు."హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు."ప్రజల నమ్మకం కోల్పోయిన మీ పాలన కొనసాగదని, ప్రజలు రోడ్లపైకి వస్తే మీ దుర్మార్గానికి చరమగీతం పాడబడతుంది" అని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు తక్కువచేయడం అప్రజాస్వామిక చర్య అని మూడవత్ రాంబల్ నాయక్ స్పష్టం చేశారు. "ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడంలో బీఆర్ఎస్ వెనుకడుగు వేయదని" తెలియజేశారు.

## పాఠశాల సమయానికి బస్సులు నడపండి : ఏఐవైఎఫ్ డిమాండ్



ప్రజా గొంతుక ప్రతినిధి:- మక్తల్.05-12-2024

విద్యార్థులకు పాఠశాల సమయానికి ఆర్టీసీ అధికారులు సమయానికి బస్సులు నడపాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి.కుతుబ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో ఆయన విద్యార్థులకు సరిపడా బస్సులు లేవని ఆందోళన చేపట్టారు. గ్రామం నుండి దాదాపు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజు వెళ్తుంటారని ఉదయం 8 గంటలకు ఒక బస్సు తర్వాత 10 గంటలకు ఇంకో బస్సు మాత్రమే మరికల్, ఆత్మకూరు రోడ్లలో నడుస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల సమయాల్లో బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి వాహనభారీ ర్యాలీ.. సభ....

కాంగ్రెస్ ది అభయ హస్తం కాదు.. బస్మాసుర హస్తం...!? అధికారం కోసం కాంగ్రెస్ గ్యారంటీల గారడి చేసింది.. ప్రజా పాలన ఫెయిల్... 6గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది.. వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది.. ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...? బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు.. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని , భస్మాసుర హస్తమని , అధికారంలోకి వచ్చి ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన హుజరాబాద్ లో సభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా, ఆడబిడ్డలకు రూ .2500 ఇవ్వనందుకా,నిరుద్యోగులకు భృతి 4016 ఇవ్వనందుకా, రైతు భరోసా ఎగ్గొట్టినందుకా,రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకా, పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనందుకా,అని కృష్ణ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.. హుజురాబాద్ నియోజకవర్గ సభలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో- కన్వీనర్ పుప్పాల రఘు ,జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, హుజూర్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి శోభన్ బాబు,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు పైల వెంకటరెడ్డి నల్ల సుమన్ నియోజకవర్గ బీజేపీ మండల అధ్యక్షులు , జీడి మల్లేష్,సంపెల్లి సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, లతోపాటు వినయ్, కొండల్ రెడ్డి , మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పారామం వద్ద జంక్షన్ ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 5 (ప్రజాగొంతుక) :





ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా గురురావం మాదాపూర్ లోని శిల్పరామం వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరీకరణ చేపట్టిన జంక్షన్ ను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సుందరికరించి అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలి ని తీర్చి దిద్దడమని చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన ఏర్పాట్లు చేశామన్నారు.నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో చందానగర్,శేరిలింగంపల్లి సర్కిల్ ల్ల డీసీలు మోహన్ రెడ్డి, డీసీ ముకుంద రెడ్డి , గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సమ్మారెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ రావు, శ్రీను,పింటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులపై నిరసన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి. కౌశిక్ రెడ్డి, ఏనుగుల. రాకేష్ రెడ్డి అక్రమ అరెస్టులను ఖండిస్తూ దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కనితి రాముడు ఆధ్వర్యంలో లక్ష్మీనగరం ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామ్యకమైన చర్య అని ఈ అరెస్టులను ఖండిస్తూ, ప్రజాపాలనగా చెప్పుకునే ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులకు ప్రశ్నించే హక్కు లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేసి, ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో ఆ పార్టీ మండల కో కన్వీనర్ ఎండి. జానీ పాషా,నాయకులు దామెర్ల.శ్రీనివాస్, జుంజూరి.జయసింహ,తంతరపల్లి.వెంకటేశ్వర్లు,మర్మం.గంగరాజు,కుమ్మారికుంట.సూర్య,కణితి.లక్ష్మణ్,జిలకర.గంగరాజు, వా.కృష్ణ,మాజీ సర్పంచ్ పోడియం.రామయ్య,ఉమ్మినేని నాగరాజు,మాజీ ఎంపీటీసీ మడకం.రామారావు,ఉబ్బా.నరసింహారావు,తుర్రం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం..

## జనగామ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరికొంతమంది ఎమ్మెల్యేలు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టుకు నిరసనగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా మాజీ రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీ కో ఆప్షన్ షబ్బీర్, నాయకులు బోడిగం గోవర్ధన్ రెడ్డి, గర్నపల్లి మల్లయ్య, మీస శ్రీనివాస్, యాదగిరి, మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన కుందారపు రవి లావణ్య కూతురు మానస వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుక గా 5000ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, చెవిటి శ్రీకాంత్ ,బింగి భరత్, చెవిటి రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారు....

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేర్చే వరకు బీజేపీ అడుగడుగునా అధికార పార్టీని నిలదీస్తుంది–
–రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది,డిసెంబర్ 5 (ప్రజాగొంతుక) :




భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ సూపరింటెంట్ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను అమలు కాని హామీలను వివరిస్తూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు.6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచు లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్స్,బీడీ కార్మికుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు.రైతులకు రైతు బీమా అన్నారు, పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టుకొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒక రోజు ప్రజలు సరైన తీర్పిస్తారన్నారు. కేసీఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు,మణి భూషణ్,టాక్ సభ్యులు బుచ్చిరెడ్డి, నాగులు గౌడ్ ,మహిపాల్ రెడ్డి,ఎల్లేష్, రామ్ రెడ్డి,మాణిక్,శ్రీధర్ గౌడ్, భూపాల్ రెడ్డి, నరసింగరావు , ఆంజనేయులు సాగర్ ,నరసింహ చారి, గోపాల్ రావు, సీతారామరాజు, రాజేష్ గౌడ్ రమణయ్య, లక్ష్మణ్, మహేష్ ,అజిత్, చంద్రశేఖర్ యాదవ్, శివ సింగ్ ,వీరు యాదవ్, శాంతిభూషణ్, కోటేశ్వరరావు రవి గౌడ్ , జితేందర్, శ్రీనివాస్ యాదవ్, విజయేందర్, పవన్ యాదవ్ , అరవింద్, జితేందర్ ,పద్మ ,మేరీ , వరలక్ష్మి,విజయలక్ష్మి,జ్యోతి,అనూష, క్రాంతి ,కృష్ణ దాస్ , ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి అసోసియేషన్ సభ్యులను సన్మానించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది:



డిసెంబర్ 5 (ప్రజాగొంతుక) :గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలోని సెంటినరి కన్వెన్షన్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన 11 వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ అసోసియేషన్ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కు జాతీయ స్థాయి అవార్డ్ వచ్చిన సందర్భంగా గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ కాలనీకి జాతీయ స్థాయిలో అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. పార్క్ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలందరికి ఆహ్లాదం పంచుతుందని అన్నారు. కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు త్వరలోనే చేపడుతామని, కాలని అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుల్ మోహర్ కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రెసిడెంట్ షేక్ ఖాసీం, జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు మోహన్ రావు, ప్రభాకర్ చారి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మెంబర్ విల్సన్, సత్యనారాయణ, కిరణ్, వెంకట్ రెడ్డి, నరేష్, కృష్ణం చారి, జాయింట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఎస్ఐ ని సన్మానించిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు

ప్రజా గొంతుక్/జనగామ జిల్లా




జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోని పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన కందుకూరి సోని గౌడుని గురువారం రోజున కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు... మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్చం అందించి... శాలువాతో ఘనంగా సన్మానించారు... అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో పుట్టి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి వన్నెతెచ్చిన... కందుకూరు సోని గౌడ్ అన్నారు. గౌడ జాతిలో పుట్టి ఎంతో కష్టపడి... ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ట్రైన్ ఎస్సై సోనీ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్, బండపల్లి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు బల్నే భిక్షపతి, బుర్ర లక్ష్మి నారాయణ, బల్నే రాజయ్య, బస్వగాని మహేందర్, బైరాగొని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య, పనమైన వెంకటేష్ గౌడ్, కుర్ర రాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.